بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 25.11.2022 (Telugu)**

# హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా హజ్రత్ అబూబక్‌ర్ సిద్దీఖ్ (రజి) తఆలా అన్‌హు సద్గుణముల విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 25.11.2022 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీకలహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్ – బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం – అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ – అర్రహ్మా నిర్రహీం – మాలికి యౌమిద్దీన్ – ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ – ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ – సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్,తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. హజ్రత్ అబూబక్‌ర్ సిద్దీఖ్ (రజి) జీవిత చరిత్ర సంఘటనలు ప్రస్తావించబడుతున్నవి. ఈ పరంపరలోనే ప్రజా సేవ, బీదలకు అన్నదానము చేయుట గురించి ఇట్లు వివరములు లభిస్తున్నాయి. ఇస్లాం స్వీకరించక ముందు కూడ ఖురైష్‌ల ఉత్తమ ప్రజలలో హజ్రత్ అబూబక్‌ర్ (రజి) పరిగణించబడేవారు. తమకు ఎదురయ్యే కష్టములలో ప్రజలు వారితో సహాయము తీసుకునేవారు. వారు మక్కాలో పెద్ద పెద్ద విందులు, ఆతిథ్యములను ఏర్పాటు చేసేవారు. మూర్ఖత్వ కాలములో ఖురైష్‌ల ప్రత్యేక, గొప్ప ప్రజలలో వారు గణించబడేవారు. ప్రజలు తమ సమస్యలు, విషయములలో వారిని ఆశ్రయించేవారు. హజ్రత్ అబూబక్‌ర్ (రజి) నిరుపేదలకు, పీడితులకు ఎంతో దయామయునిగా వుండేవారు. చలికాలములో దుప్పట్లు కొనుగోలు చేసి అవసరమున్న ప్రజలలో పంచి పెట్టేవారు.

మరొక కథనమిట్లు గలదు. ఖిలాఫత్ పదవిని చేపట్టకముందు వారు (రజి) ఒక అనాథ కుటుంబ మేకల పాలు పిండేవారు. ఖలీఫా అయిన తర్వాత కూడ వారు (రజి) తమ నివాసమును మదీనాకు మార్చక ముందు ఆరు నెలల వరకు గతము మాదిరిగానే ఈ సేవను కొనసాగించిరి. హజ్రత్ ఉమర్ (రజి) మదీనా శివారులో నివాసముండే ఒక అంధురాలైన వృద్ధురాలికి సపర్యలు చేసేవారు. వారు (రజి) ఆమె కొరకు మంచినీళ్లు తెచ్చేవారు, ఆమె ఇతర పనులు చేసి పెట్టేవారు. ఒకసారి ఆమె ఇంటికి వారు (రజి) వెళ్లగా మరొకరు వచ్చి వారి కంటే ముందే ఆమె పనులన్ని చేసిపోయెనని వారికి తెలిసినది. కావున వారు (రజి) రెండవసారి త్వరగా ఆమె ఇంటికి వెళ్లి, రహస్యముగా కూర్చొని, చూడగా హజ్రత్ అబూబక్‌ర్ (రజి) గారే వచ్చిరి, అప్పుడు వారు ఖలీఫాగా కూడ వుండిరి. కనుక హజ్రత్ ఉమర్ (రజి) ఇట్లనుకొనిరి. వీరు (రజి) మాత్రమే పుణ్యములలో నా కంటే ముందు వెళ్లగలరు.

మరొక కథనములో ఇట్లు గలదు. ఒకసారి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించిరని హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబీబక్‌ర్ (రజి) ఉల్లేఖించిరి. ఇద్దరి భోజనము కలిగిన వ్యక్తి మూడవ వ్యక్తిని తీసుకెళ్లండి, నలుగురు వ్యక్తుల భోజనము కలిగి వున్న వ్యక్తి ఐదవ వ్యక్తిని తీసుకెళ్లవలెను. హజ్రత్ అబూబక్‌ర్ (రజి) ముగ్గురిని తీసుకొని వెళ్లిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పది మందిని తీసుకొని వెళ్లిరి. హజ్రత్ అబూబక్‌ర్ (రజి) అతిథులకు భోజనము వడ్డించిన తర్వాత కూడ భోజనము మిగిలినది, పైగా మూడు రెట్లు అధికమైనది. కావున హజ్రత్ అబూబక్‌ర్ (రజి) ఆ భోజనమును

తీసుకొని పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి వచ్చిరి. అక్కడ కూడ చెప్పుకోదగ్గ సంఖ్యలో ప్రజలు ఆ ఆహారమును భుజించిరి. ఈ శుభమును అల్లాహ్ తఆలా హజ్రత్ అబూబక్ర్ (రజి) భోజనములో కల్పించెను.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు ఉపదేశించిరి. హజ్రత్ అబూబక్ర్ (రజి) కుమారుడు అబ్దుర్రహ్మాన్ (రజి) కూడ ఖిలాఫత్‌కు అర్హులుగా వుండిరి. వారి (రజి) స్వభావము హజ్రత్ ఉమర్ (రజి) కంటే ఎక్కువ మృదుస్వభావికులు, ప్రతిభలో వారి కంటే తక్కువేమి కాదు, మీ తర్వాత వారిని ఖలీఫా చేయండిని ప్రజలనిరి. కాని హజ్రత్ అబూబక్ర్ (రజి) – హజ్రత్ ఉమర్ (రజి) స్వభావములలో తేడా వున్నను హజ్రత్ ఉమర్ (రజి)నే హజ్రత్ అబూబక్ర్ (రజి) ఖిలాఫత్ కొరకు ఎన్నుకున్నారు. సారాంశమే మనగా ఖిలాఫత్‌తో హజ్రత్ అబూబక్ర్ (రజి) ఎలాంటి స్వప్రయోజనము పొందలేదు. వారు (రజి) ప్రజా సేవలోనే తమ ఉన్నతిని భావించేవారు. ధర్మమూర్తుల ఒక కథనమిట్లు గలదు. హజ్రత్ అబూబక్ర్ (రజి) దాసునితో హజ్రత్ ఉమర్ (రజి) ఏ ఏ పనులు నీ యజమాని చేసేవారు. తద్వారా నేను కూడ ఆ పనులను చేయుదునని అడిగిరి. దాసుడిట్లనెన. హజ్రత్ అబూబక్ర్ (రజి) ప్రతి రోజు రొట్టెలు తీసుకొని ఫలానా దిశకు వెళ్లేవారు. తదనంతరం హజ్రత్ ఉమర్ (రజి) కూడ ఆ దాసుణ్ణి తన వెంట తీసుకొని అటు వైపు వెళ్లిరి. అక్కడ చూడగా కాళ్లు చేతులు లేని వ్యక్తి దివ్యాంగుడైన అంధుడు ఓ గుహలో కూర్చొని వుండెను. హజ్రత్ ఉమర్ (రజి) అతని నోట్లో ఒక రొట్టె ముక్కను పెట్టిరి. వెంటనే అతను రోధించసాగి, అల్లాహ్ తఆలా హజ్రత్ అబూబక్ర్ (రజి)ను కరుణించుగాక! వారెంతటి గొప్ప వ్యక్తని అనెను. హజ్రత్ అబూబక్ర్ (రజి) మృతి చెందిన విషయము నీకెలా తెలిసినదని వారడిగిరి. అతడిట్లు సమాధానమిచ్చెను. నా నోట్లో పళ్లు లేవు. అందుకే హజ్రత్ అబూబక్ర్ (రజి) నమిలిన తర్వాత రొట్టె నా నోట్లో పెట్టేవారు. నేడు రొట్టె ముక్క గట్టిగా వున్నందున నా నోట్లో రొట్టె ముక్క పెట్టే వ్యక్తి మరొకరని నేను భావించాను. హజ్రత్ అబూబక్ర్ (రజి) ఎన్నడు క్రమం తప్పే వారు కాదు. ఇప్పుడు క్రమం తప్పినందున నిశ్చయముగా అబూబక్ర్ (రజి) ప్రపంచములో ఇక లేరని తెలుసుకున్నాను. కావున రాజరికముతో హజ్రత్ అబూబక్ర్ (రజి) ఏమి పొందినారు? ప్రజా సేవతోనే వారికి ప్రత్యేక గుర్తింపు లభించినది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. దేవుని హక్కులు, ప్రజా హక్కులు అనే రెండు భాగములు శాసనములో గలవు. చూడండి! మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవలలోనే జీవితము మొత్తం గడిపినారు. హజ్రత్ అలీ (రజి)ను చూడండి. వారి దుస్తులు మొత్తం అతుకులతో నిండి పోయెను. హజ్రత్ అబూబక్ర్ (రజి) ఒక వృద్ధురాలికి హల్వా తినిపించుటను అలవర్చుకొనిరి. ఎంతటి ఏర్పాట్లతో ఇలా చేసేవారో గమనించండి. హజ్రత్ అబూబక్ర్ (రజి) అస్తమించినప్పుడు ఆ వృద్ధురాలు నేడు హజ్రత్ అబూబక్ర్ (రజి) మృతి చెందిరని అనెను. నీకు సువార్తవాణి అందినదా అని పొరుగువారు ఆమెను ప్రశ్నించగా ఆమె ఇట్లనెను. కాదు. నేడు హజ్రత్ అబూబక్ర్ (రజి) హల్వా తీసుకొని రాలేదు. అందుకే వారు మృతి చెందారని నాకు తెలిసినది. అనగా వారు జీవించి వుండగా హల్వా తీసుకొని రాకపోవడం అసాధ్యమని ఆమె భావించెను. ఎంతగా ప్రజా సేవ చేసేవారో చూడండి. ఇలాగే అందరు ప్రజా సేవ చేయవలెను.

హజ్రత్ అబూబక్ర్ (రజి) ధైర్యము, సాహసమునకు మారు పేరుగా వుండిరి. ఇస్లాం కొరకు లేదా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానము వలన పెద్ద పెద్ద ప్రమాదములను వారు లెక్క చేయలేదు. మక్కా జీవితములో వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికికి కలుగబోవు

ఏదైనా బాధను లేదా ప్రమాదమును చూసినచో వారి సల్లం రక్షణ కొరకు గోడగా ముందట నిలబడేవారు. అబీ తాలిబ్ లోయలో మూడు సంవత్సరముల వరకు బందీల జీవితము గడపవలసి వచ్చినప్పుడు స్థిరత్వము, నిలకడగా అక్కడే వుండిరి. ప్రాణ భయమున్నను వలస పోతున్న సమయములో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా, వెంట వుండే సత్కారము లభించెను. జరిగిన యుద్ధములన్నిటిలో వారు (రజి) పాల్గొనడమే కాక హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు రక్షణ బాధ్యతలను నెరవేర్చిరి.

హ్రజత్ అలీ (రజి) ఒకసారి ప్రజలను అందరికంటే ఎక్కువ వీరులు ఎవరని అడిగిరి. మీరే అని ప్రజలు సమాధానమిచ్చిరి. కాని హ్రజత్ అలీ (రజి) ఇట్లనిరి. అందరికంటే ఎక్కువ వీరులు హ్రజత్ అబూబక్ర్ (రజి). ఎందుకనగా బదర్ యుద్ధములో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద హ్రజత్ అబూబక్ర్ (రజి) ఖడ్గము పట్టుకొని నిలబడిరి. తద్వారా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు ఏవరేని అన్యారాధకుడు చేరదలచినచో ముందుగా తనను ఎదురించవలెను. ఇదే విధంగా ఉహద్ యుద్ధములో కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారనే అపోహ వ్యాపించినప్పుడు అందరికంటే ముందుగా హ్రజత్ అబూబక్ర్ (రజి) ప్రజల గుంపును చీల్చుతు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొనిరి. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు కేవలం 11 మంది గౌ।। అనుచరులు మాత్రమే మగిలి వుండిరని అంటారు. వారిలో ఒక పేరు హ్రజత్ అబూ బక్ర్ (రజి)ది కూడ వస్తుంది. ఉహద్ యుద్ధములోను పర్వతము మాటున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు పహారా ఇచ్చిన కొద్ది మంది త్యాగమూర్తులలో హ్రజత్ అబూ బక్ర్ (రజి) కూడ ఒకరు. కందకముల యుద్ధము సందర్భములో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెంట హ్రజత్ అబూ బక్ర్ (రజి) కూడ వుండిరి. హుదైబియా ఒప్పందము సందర్భమున ప్రాణ త్యాగము చేస్తామని బైఅత్ చేసిన వారిలో వారు (రజి) కూడ పాల్గొనిరి. అనంతరం లిఖించబడిన హుదైబియా ఒప్పంద సమయములో విశ్వాసము, ధైర్యము, స్థిరత్వము, ముందుచూపు, విధేయత, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అభిమానములో హ్రజత్ అబూబక్ర్ (రజి) చూపిన ఆదర్శమును హ్రజత్ ఉమర్ (రజి) తదనంతరం జీవితాంతం మరచి పోలేదు.

హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఒకసారి అవిశ్వాసులు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మెడలో త్రాడు వేసి గట్టిగా గుంజడం మొదలు పెట్టిరి. హ్రజత్ అబూబక్ర్ (రజి)కు ఈ విషయము తెలియగా పరగెత్తుకొంటూ వచ్చి అవిశ్వాసులను ప్రక్కకు నెట్టి ఇట్లనిరి. ఓ ప్రజలారా! మీకు దేవుని భయం లేదా! అల్లాహ్ నా పోషకుడని అన్నందుకు మీరొక వ్యక్తిని కొట్టుతున్నారా! అతడు మిమ్ములను ఆస్తి పాస్తులు అడగడం లేదు. అయినను మీరెందుకు అతనిని కొట్టుతున్నారు! అనుచరులు ఇట్లనుకునేవారు. మేము మా కాలములో హ్రజత్ అబూబక్ర్ (రజి)నే అందరికంటే ఎక్కువ వీరునిగా భావించేవారము. ఎందుకనగా మేము ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేసినచో ఇస్లాం అంతమగునని శత్రువులు భావించేవారు. అయినను హ్రజత్ అబూబక్ర్ (రజి) ఎల్లప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద నిలబడేవారు. తద్వారా ఎవరైనా వారిపై దాడి చేసినచో తమ యదను ముందుకు చేయాలని వారు (రజి) సంకల్పించేవారు.

హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. బైతుల్ ముఖద్దస్ ప్రయాణములో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా జిబ్రాయీల్ వున్నట్లు ప్రస్థాన సమయములో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా హ్రజత్ అబూబక్ర్ (రజి) వుండిరి. ఎలాగైతే జిబ్రాయీల్ దేవుని

ఆదేశములకు కట్టుబడి పని చేస్తారో అలాగే వారి సల్లల్లాహు అలైహి వసల్లంకు విధేయులుగా హజ్రత్ అబూబక్ర్ (రజి) వుండిరి. జిబ్రాయీల్ అనగా దేవుని వీరుడు. హజ్రత్ అబూబక్ర్ (రజి) కూడ దేవుని విశిష్ట దాసులుగా వుండిరి, ధర్మము కొరకు ఒక భయము లేని వీరునిగా వుండిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందక ముందు హజ్రత్ ఆయిషా (రజి)తో ఇట్లనిరి. నా తర్వాత ప్రజలు అబూ బక్ర్ (రజి) ను తమ ఖలీఫాగా ఎన్నుకోవాలని చెప్పేందుకు నా మనసులో పదే పదే ఆలోచన వస్తుంది. కాని మరల నేను ఆగిపోతాను. ఎందుకనగా నేను మృతి చెందిన తర్వాత అల్లాహ్ తఆలా, అతని విశ్వాస దాసులు అబూబక్ర్ (రజి) ను తప్ప మరెవరిని తమ ఖలీఫాగా ఎన్నుకోరని నా మనసుకు తెలుసు. కావున తర్వాత అలాగే జరిగింది.

హజ్రత్ అబూబక్ర్ (రజి) తమ జీవితాంతం చేసిన ఘన కార్యములు వారికే సాధ్యమయ్యెను. మరొకరు ఆ పని చేయలేక పోవుదురు. వారు చాలా మృదు స్వభావికులైనను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తర్వాత కొందరు జకాత్ దానమిచ్చుటకు నిరాకరించిరి. మొత్తం అరబ్బులు ధర్మభ్రష్టులైరి. ఇటువంటి సున్నితమైన సమయములో హజ్రత్ ఉమర్ (రజి)తో సహా ఇతర అనుచరులు సైతం మెతక వైఖరి అవలంభించవలెనని, మొదట అవిశ్వాసులను ఓడించి, తర్వాత వీరిని సంస్కరించుకోవచ్చునని అనిరి. కాని అబూబక్ర్ (రజి) ఇట్లనిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చిన ఆదేశమును మార్చు హక్కు అబూఖహాఫా కుమారునికి ఎక్కడున్నది. వీరు పూర్తిగా జకాత్ చెల్లించనంత వరకు నేను వారితో యుద్ధము చేయుదును. దేవుడు నిలబెట్టిన ఖలీఫ ఎంతటి ధైర్యము, సాహసము కలిగివుంటాడో అప్పుడు అనుచరులకు తెలిసి వచ్చింది. తుదకు హజ్రత్ అబూబక్ర్ (రజి) వారిని ఒప్పించి, వారితో జకాత్ తీసుకొని తీరిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అనుచరుల పరిస్థితిని చూడండి. పరీక్ష సమయము వచ్చినప్పుడు తమ వద్ద వున్నదంతయు దైవ మార్గములో చెల్లించిరి. హజ్రత్ అబూబక్ర్ సిద్ధీఖ్ (రజి) దుప్పటి కప్పుకొని వచ్చిరి. అనగా ఒక్క దుప్పటి మాత్రమే ధరించి, మిగతాది మొత్తం దైవ మార్గములో సమర్పించిరి. అనంతరం అల్లాహ్ తఆలా దానికి ఫలితము కూడ అందించెను. సారాంశమేమ నగా ఇదే నిజమైన విశిష్టత. పుణ్యము, ఆధ్యాత్మిక అభిరుచిని పొందుటకు దైవ మార్గములో వినియోగించిన ధనము మాత్రమే పనికి వచ్చును.

చివరలో హుజూరె అన్వర్ ఇట్లనిరి. మిగతా ప్రస్తావన తర్వాత కొనసాగును. ఇన్ షా అల్లాహ్.

**అల్ హందులిల్లాహి నహ్మదుహూ వనస్తఈనుహూ వనస్తఘ్ఫిరుహూ వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మంయ్యహ్దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమంయ్యుజ్లిల్హు ఫలా హాదియలహు వనష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలుహూ. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్లి వల్ ఇహ్సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్హా అనిల్ ఫహ్షాఇ వల్ మున్కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్కురుల్లాహ యజ్కురుకుం వద్వూహు యస్తజిబ్లకుం వలజిక్రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*